GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 236 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 21-02-2025 | పేజీలు : 3

## ప్రారంభమైన లోకో పైలట్ల 36 గంటల సమ్మె



**టీమీడియా, ఫిబ్రవరి 20, ఢిల్లీ:**

రైల్వే మంత్రిత్వ శాఖ తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ దేశంలోని లోకో పైలట్లు ప్రకటించిన 36 గంటల నిరాహార దీక్ష ఈరోజు ప్రారంభమైంది. గురువారం ఉదయం 7 గంటల నుండి శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు సమ్మె జరుగుతుంది. ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లలో డ్యూటీ సమయాన్ని ఆరు గంటలకు తగ్గించడం, సరకు రవాణా రైళ్లలో ఎనిమిది గంటలకు తగ్గించడం, వారానికి 30 గంటల విశ్రాంతి ఇవ్వడం, రన్నింగ్ అలవెన్స్ పెంచడం, లోకో పైలట్ల పోస్టులకు నియామకాలు చేయడం మరియు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించడం వంటి డిమాండ్లపై ఈ సమ్మె జరుగుతోంది.

# దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణం

- ప్రధాని మోదీ సహా బీజేపీ, ఎన్‌డీఏ ప్రముఖులు హాజరు



**టీమీడియా, ఫిబ్రవరి 20, ఢిల్లీ ::**

దిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమెతో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గురువారం ప్రమాణం చేయించారు. దిల్లీ మంత్రులుగా పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మంజిందర్ సిర్సా, రవీందర్ ఇంద్రాజ్, కపిల్ మిశ్ర, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. దిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా సహా పలువురు కేంద్రమంత్రులు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇతర ఎన్?డీఏ నేతలు హాజరయ్యారు.

**రేఖా గుప్తా రాజకీయ ప్రస్థానం**

1974 జులై 19న హరియాణాలోని జుల్నాలో జన్మించారు రేఖా గుప్తా. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్ రామ్ కళాశాలలో బీకాం పూర్తి చేశారు. 1992లో ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించిన ఆమె 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగానూ సేవలు అందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు.

1998లో మనీశ్ గుప్తాను రేఖా గుప్తా పెళ్లి చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్?గా గెలుపొందారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్?గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్ఎస్ఎస్?తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. ఇటీవల జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన 50 ఏళ్ల రేఖా గుప్తాకు దిల్లీ సీఎం పగ్గాలు అప్పగించింది బీజేపీ అధిష్ఠానం.

**దిల్లీ నాలుగో మహిళా సీఎంగా రేఖా గుప్తా**

రేఖా గుప్తా దిల్లీకి నాలుగో మహిళా సీఎంగా సేవలు అందించనున్నారు. గతంలో సుష్మా స్వరాజ్ (బీజేపీ), షీలా దీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశీ (ఆప్) ముఖ్యమంత్రులుగా పనిచేశారు. అలాగే బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్ తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఐదో మహిళగా రేఖా గుప్తా నిలిచారు. అలాగే దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవి చేపట్టిన 18వ మహిళగా రేఖా గుప్తా ఉన్నారు. మరోవైపు, రేఖా గుప్తాకు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రత కేటాయించింది. అతిశీ సీఎంగా ఉన్న సమయంలో ఆమెకు కూడా జెడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించింది.

## కుంభమేళాలో నీచపు వ్యాపారం

- స్నానం చేస్తున్న మహిళల వీడియోలు • సైట్లలో, టెలిగ్రామ్ ఛానల్స్‌లో అమ్మకం

**టీమీడియా, ఫిబ్రవరి 20,ప్రయాగ్‌రాజ్ :**



చేసిన పాపాలు పోతాయని చాలా మంది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళాకు వెళ్లి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఇప్పటివరకు ఏకంగా 55 కోట్ల మంది కుంభమేళాలో పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేశారు. అయితే పాపాలు పోతాయని భక్తులు గంగా, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో స్నానం చేస్తుంటే కొంతమంది నీచులు అక్కడ కూడా తామ కామ బుద్ధిని చూపిస్తున్నారు. దాన్ని కూడా ఓ నీచ వ్యాపార మార్గంగా చూస్తున్నారు. కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమంలో మహిళలు స్నానాలు చేస్తున్న సమయంలో, వాళ్లు బట్టలు మార్చుకుంటున్న సమయంలో దొంగచాటుగా వీడియోలు తీసి.. వాటిని అశ్లీల వీడియోల సైట్లలో, టెలిగ్రామ్ ఛానల్స్‌లో అమ్ముకుంటున్నారు. టెలిగ్రామ్‌లో ఇప్పటికే అనేక వీడియోలు వచ్చినట్లు సమాచారం.

అందమైన మహిళలు స్నానం చేస్తున్న సమయంలో తడిబట్టల్లో వారిని వీడియోలు తీయడం, అలాగే అక్కడే ఎక్కడో ఓ చోట అమ్మాయిలు బట్టలు మార్చుకుంటేంటే వీడియోలు తీస్తున్నారు కొంతమంది దరిద్రులు. వారి కామ వాంఛ తీర్చుకోవడంతో పాటు వాటిని ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. కొన్ని అడల్ట్ కంటెంట్ సైట్‌లతో పాటు, ఓపెన్ బాతింగ్, కుంభమేళా ఉమెన్స్ బాతింగ్ వీడియోస్ అంటూ గ్రూప్‌లు క్రియేట్‌చేసి వాటిలో ఈ వీడియోలను అమ్మకానికి పెడుతున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో కుంభమేళాలో పాల్గొన్న చాలా మంది మహిళలు ఆందోళన చెందుతున్నారు. తమ వీడియోలు అందులో ఉన్నాయని కంగారు పడుతున్నారు.

దీనిపై సోషల్ మీడియాతో పాటు మీడియాలోనూ కథనాలు రావడంతో పోలీసులు కూడా స్పందించారు. డీఐజీ వైభవ్ కృష్ణ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. "వీడియోలు పోస్ట్ చేసిన టెలిగ్రామ్ ఛానెల్స్‌ను గుర్తించే పనిలో ఉన్నాం. అలాగే వీడియోలు రికార్డ్ చేసి అమ్మకానికి పెట్టిన వారిని పట్టుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం" అని తెలిపారు. భక్తి భావంతో వందల మంది చుట్టూ ఉన్నా కూడా మహిళలు పవిత్ర భావనతో త్రివేణి సంగమంలో బహిరంగంగానే పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మన చుట్టూ ఉండేవాళ్లు కూడా భక్తి భావంతోనే ఉంటారు కదా అనే నమ్మకంతో వాళ్లు అక్కడే స్నానాలు చేస్తుంటారు. కానీ, కొంతమంది నీచులు వారి నమ్మకాన్ని గంగలో ముంచేస్తూ.. గలీజ్ పనులకు దిగుతున్నారు. అలాంటి వారిని వెంటనే పట్టుకొని తగిన విధంగా బుద్ధి చెప్పాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కేంద్రమంత్రి పాటిల్‌తో చంద్రబాబు, పవన్ భేటీ

- నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చ



**టీమీడియా, ఫిబ్రవరి 20, ఢిల్లీ :**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం మంచిగా జరిగిందని సీఎం చంద్రబాబు తెలిపారు. పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని విన్నవించినట్లు తెలిపారు.గోదావరి నుంచి 200 టీఎంసీల వరద నీటిని బనకచెర్లకు తరలించే లక్ష్యంతో చేపట్టిన పోలవరం - బనకచెర్ల లింక్ ప్రాజెక్టుకు మద్దతు కోరినట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాన్ని కరవు రహితంగా మారుస్తుందని తెలిపారు. 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. పరిశ్రమలకు 20 టీఎంసీల నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా కేటాయించవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ భేటీ అనంతరం చంద్రబాబు, పవన్? కల్యాణ్? దిల్లీ సీఎం ప్రమాణస్వీకారానికి హాజరయ్యారు.ఢిల్లీ వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర జలవనరుల శాఖామంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ ని కలిశారు. చంద్రబాబు ఆయనకు శాలువా కప్పి సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. అనంతరం ఏపీలో జల్ జీవన్ మిషన్, సాగునీటి నిర్వహణఈ కార్యక్రమం అనంతరం ఎన్డీఏ నేతలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా విందు ఇవ్వనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి దేవేశ్‌తో భేటీ కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రంలోని మిర్చి రైతుల సమస్యపై చర్చించనున్నారు. మిర్చి రైతుల సమస్యపై ఇప్పటికే కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు సీఎం చంద్రబాబు లేఖ రాశారు.



## మేడిగడ్డ కుంగుబాటుపై కేసు వేసిన వ్యక్తి హత్య

- కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపిన ఆగంతకులు
- సీఎం రేవంత్ రెడ్డి ఆరా

**టీమీడియా, ఫిబ్రవరి 20,భూపాలపల్లి :**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్? ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి(47) దారుణ హత్యకు గురయ్యారు. బుధవారం రాత్రి 7.15 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో ఆయనను నరికి చంపారు. ఈయనపై గతంలో భూ వివాదాల విషయమై పలు కేసులు నమోదయ్యాయి. కాగా హత్యకు పూర్తి వివరాలు తెలియరాలేదు. ఘటనపై ఇంకా తమకు ఫిర్యాదు అందలేని పోలీసులు తెలిపారు. మరోవైపు రాజలింగమూర్తి హత్యపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ఇందుకు గల కారణాలపై నిఘా వర్గాల నుంచి సీఎంవో సమాచారం కోరారు.బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రాజలింగమూర్తి వార్డు మాజీ కౌన్సిలర్? అయిన నాగవెల్లి సరళ భర్త. ఆమె 2019లో జరిగిన పురపాలక ఎన్నికల్లో భూపాలపల్లి లోని 15వ వార్డు నుంచి బీఆర్ఎస్? తరఫున కౌన్సిలర్‌గా గెలుపొందారు. కొద్ది నెలల తర్వాత నాగవెల్లి సరళను బీఆర్ఎస్? నుంచి బహిష్కరించారు. ఈ నెల 19వ తేదీన రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డలో సోదరుల ఇంట్లో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లి బైక్?పై భూపాలపల్లికి తిరిగి వస్తున్నాడు.సరిగ్గా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న క్రమంలో 4 నుంచి ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు మంకీ క్యాపులను ధరించి ఆయన్ను చుట్టుముట్టారు. ఒక్కసారిగా కత్తులు, గొడ్డళ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారు. తలకు బలమైన గాయంతో పాటు కత్తిపోట్ల కారణంగా అతడి ప్రేగులు బయటకు వచ్చేశాయి. స్థానికులు వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.

### భూ తగాదాలే కారణమా? :

రాజలింగమూర్తి 2 దశాబ్దాలుగా వరంగల్‌కు చెందిన ఓ ప్రముఖ న్యాయవాది ద్వారా భూ సమస్యలను పరిష్కరించేవారు. రాజలింగమూర్తిపై గతంలో పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఓపెన్‌కాస్ట్ గనుల తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోందని సింగరేణిపై ఎన్?జీటీ( నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్)లో ఆయన ఫిర్యాదు చేశారు.తన భర్త దారుణహత్యకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్? బుర్ర చంద్రయ్య, వార్డు మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని రాజలింగమూర్తి భార్య సరళ, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో నేషనల్? హైవేపై బుధవారం రాత్రి బైఠాయించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు.రాజలింగమూర్తి హత్యపై సీఎంవో ఆరా : భూపాలపల్లిలో దారుణహత్యకు గురైన రాజలింగమూర్తి హత్యకు గల కారణాలపై నిఘావర్గాల నుంచి సీఎంవో సమాచారం కోరింది. మేడిగడ్డ కుంగుబాటుపై కేసు వేసిన వ్యక్తి హత్యపై ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో) ఆరా తీసింది.

## సంప్రోక్షణ మహోత్సవం...

- సీఎం రేవంత్‌కు ఆహ్వానం !



**టీమీడియా, ఫిబ్రవరి 20,హైదరాబాద్ బ్యూరో:**

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యదర్శి శైలజా రామయ్యర్‌తో పాటు ఆలయ ఈఓ, అర్చకులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ నెల 23న నిర్వహించనున్న స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేశారు.




## సీఎం రేఖా గుప్తా సర్కార్‌కు సవాళ్ల స్వాగతం

- యమునా నది ప్రక్షాళన • వాయుకాలుష్యం మరో అతిపెద్ద సమస్య

**టీమీడియా, ఫిబ్రవరి 20, ఢిల్లీ :**



దిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురి ప్రముఖుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆమె సచివాలయానికి వెళ్లారు. ఆ సమయంలో రేఖా గుప్తా వెంట దిల్లీ బీజేపీ ఇన్‌ఛార్జ్ బైజయంత్ పండా, అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా సహా పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.వికసిత్? దిల్లీ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం ఒక్క రోజు కూడా వృథా చేయదని సీఎం రేఖా గుప్తా తెలిపారు. ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను తాము నెరవేరుస్తామని చెప్పారు. కొత్త మంత్రివర్గం గురువారం సాయంత్రం 7 గంటలకు సమావేశమవుతుందని వెల్లడించారు. అనంతరం మంత్రులతో కలిసి యమునా ఘాట్‌లో హారతి ఇస్తామని పేర్కొన్నారు.

రేఖా గుప్తా సర్కార్?కు సవాళ్ల స్వాగతం

దిల్లీలో బీజేపీ ప్రభుత్వానికి అనేక సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే కీలక ఎన్నికల హామీలను అమలు చేయడం రేఖాగుప్తా సర్కార్‌కు కత్తిమీద సాములాగే కనిపిస్తోంది. ఇదే సమయంలో రాజధాని నగరాన్ని కొన్నేళ్లుగా పట్టిపీడిస్తున్న కాలుష్య భూతాన్ని తరిమికొట్టడం, మౌలిక వసతుల కల్పన, యమునా నది ప్రక్షాళన బీజేపీ ప్రభుత్వం ముందు అతిపెద్ద సమస్యలుగా ఉన్నాయి.దిల్లీలో 26 ఏళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ మొదట ఎన్నికల హామీలపై దృష్టిపెడతామని ఇప్పటికే సంకేతాలిచ్చింది. దిల్లీలోని ప్రతి పౌరుడి సంక్షేమం, సాధికారత, సమగ్రాభివృద్ధి కోసం పూర్తి నిజాయితీతో, అంకితభావంతో పనిచేస్తానని సీఎం రేఖా గుప్తా ఇప్పటికే ప్రకటించారు. ఈ కోవలో ఎన్నికల హామీల్లో అత్యంత కీలకమైన మహిళలకు ప్రతినెలా 2500 రూపాయలు చెల్లించే పథకాన్ని అమలు చేయాల్సి ఉంది. ఇది బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో అత్యంత **కీలకమైన పథకం.**

ఇదే సమయంలో ఆప్ సర్కార్ అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగిస్తామని బీజేపీ ప్రకటించినందున 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాల్సి ఉంది. ఉచితంగా మంచినీటి కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి. దిల్లీలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించాల్సి ఉండగా మరో రూ.5 లక్షలు అదనంగా ఖర్చు చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఆప్ సర్కాం

మిగతా 3లో..

# పౌల్ట్రీ ఫామ్‌ను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లాలోని మదనాపురం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడిన నేపథ్యంలో సమీప ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు శివారులోని పౌల్ట్రీ ఫామ్ ను పరిశీలించారు. కోళ్ళ ఏ విధంగా మృత్యువాత పడ్డాయి అనే విషయంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని, సంబంధిత కోళ్ల ఫారం యజమానిని ఆరా తీశారు. ఇటీవల బయటకి ఏమైనా కోళ్లు అమ్మారా అని ప్రశ్నించగా, ఎవరికి అమ్మలేదని చనిపోయిన వాటన్నిటినీ ఫామ్ సమీపంలోనే పూడ్చి వేసినట్లు యజమాని బదులిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు గ్రామంలో గాని, సమీపంలో ఉన్న చికెన్ దుకాణాలను తెరవనీయ వద్దని, ఎవరైనా అమ్మకాలు జరిపితే వెంటనే బైండోవర్ చేసి, చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు ఆదేశించారు. ఎవరూ చికెన్ అమ్మడానికి వీల్లేదని ఆదేశించారు. సమీపంలోని ఇతర పౌల్ట్రీ ఫారం లను సైతం పశుసంవర్ధక శాఖ అధికారులు సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ఏదైనా ఫామ్ లో కోళ్లకు అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే స్టాక్ బయటికి వెళ్లకుండా ఆపివేయాలని ఆదేశించారు. కొన్నూరు సంఘటనపై శాంపిల్స్ విబిఆర్ఐ కి పరీక్షల కోసం పంపినట్లు తెలిపారు. ల్యాబ్ నుంచి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కారణాలు ఏంటి అనే వివరాలు తెలుస్తాయని చెప్పారు. కొన్నూరు పౌల్ట్రీ ఫార్మ్ ఘటనపై కోడి పిల్లలు సరఫరా చేసిన సంబంధిత కంపెనీ ప్రతినిధులను పిలిపించి విచారణ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొన్నూరు గ్రామంలో పర్యటించి చికెన్ దుకాణాలను తనిఖీ చేశారు. చికెన్ అమ్మడానికి వీల్లేదని దుకాణదారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ధార్ గ్యాంగ్ లీడర్‌ను పట్టేసిన పోలీసులు..

- దేశవ్యాప్తంగా కేసులు




**టీ మీడియా, ఫిబ్రవరి20,నల్లగొండ :**

అంతర్రాష్ట్ర దొంగల ముఠా.. ధార్ గ్యాంగ్‌కి చెందిన ప్రధాన నిందితుడు మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్టు కాగా, మరో ముగ్గురు నిందితులు పరారిలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. మహమ్మద్ అస్రఫ్ ఖాన్‌పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు ఉన్నాయి. ఏపీ నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు.. ఈ నెల తొమ్మిదో తేదీన చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణించాడు. హైదరాబాద్‌లోని మారీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డికి సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు.

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి సమీపంలోని పూజిత హోటల్ వద్ద టిఫిన్, మూత్ర విసర్జనకు వెళ్లి వచ్చేసరికి.. వెంకటేశ్వర్లు బ్యాగ్ మాయమైంది. దీంతో అతన నార్కెట్ పల్లి పోలీస్‌లకు వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశాడు. పోలీసులు పూజిత హోటల్ నందు సీసీ ఫుటేజిని పరిశీలించారు. మారుతి కారులో నలుగురు వ్యక్తులు వచ్చి ఒకరు వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించారు. సీసీ పుటేజి ఆధారంగా నలుగురు వ్యక్తులు పాత నేరస్థులు మధ్యప్రదేశ్‌కు చెందిన ధార్ గ్యాంగ్ గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్ లోని ధార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్‌ను పట్టుకోగా, మరో ముగ్గురు నిందితులు పరారయ్యారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చెబుతున్నారు. అస్రఫ్ ఖాన్ నుండి 25 లక్షల రూపాయల నగదు కారును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ధార్ గ్యాంగ్‌పై దేశవ్యాప్తంగా పలు కేసులు ఉన్నాయని ఆయనకు తెలిపారు.

# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో :**

పదవ తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మెస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. స్టాక్ దించుకున్నప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ముందు సూపర్ వైజర్లు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహారము, వసతి ఎలా ఉన్నాయని ప్రశ్నించగా బాగానే ఉన్నాయని విద్యార్థులు బదులిచ్చారు. పదో తరగతి బోర్డు పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు

**టీ మీడియా, ఫిబ్రవరి20,మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు వివాహ వేడుకలు మరియు పలు జాతర మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## శుభాకాంక్షలు తెలియజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 20,మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీ పి సీసీ ) అధ్యక్షులుగా కావాలి గోపాల్ ముదిరాజ్ గారు మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ (టీపీసీసీ ) జనరల్ సెక్రటరీ గా కర్కల ఉపేందర్ రెడ్డి నియమితులైన సందర్బంగా . ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు . అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్కమిటీ మెంబర్‌కి హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు

**టీ మీడియా, ఫిబ్రవరి 20,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా రవీందర్ నియమితులైన సందర్బంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి టీజీవో ' ఎస్ 2025 డైరీ అందజేశారు. అనంతరం హన్మంతన్న మేడ్చల్ జిల్లా కలెక్టర్ నుండి ప్రొసీడింగ్స్ ఆర్డర్ తీసుకున్న రవీందర్ కి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితుని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 20, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డ్(బాలాజీ నగర్) నందు కార్పెంటర్ జీవన్ రావుకు సంబంధించిన గోదాం అగ్ని ప్రమాదానికి గురై బాధితుడికి తీవ్ర నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఫోన్ ద్వారా పరామర్శించడం అదేవిధంగా గురువారం స్వయంగా ప్రమాదస్థలిని సందర్శించి ప్రమాదం జరిగిన విషయాలను అడిగి తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. జీవన్ రావు ధైర్యంగా ఉండాలని ప్రభుత్వ పరంగా వచ్చే నష్టపరిహారం కోసం కృషి చేస్తామని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వ్యాపారస్తులు ఖచ్చితంగా నష్ట పరిహారం కోసం భీమా కలిగివుండాలి సూచించారు.

### యాదయ్యకు ఘన నివాళులు

తెలంగాణ అమర వీరుడు సిరిపురం. యాదయ్యకు నివాళులు అర్పించిన చిన్నారులు కంచ.తన్వీ. శా,కంచ. కాత్యా యని. తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన సిరిపురం.యాదయ్య కు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిన్నారులతో కలసి తన నివాసంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమ్మరి బాలస్వామి కుమ్మరి లక్ష్మి గృహ వేడుకలో పాల్గొన్నారు. ఇట్టి గృహానికి హాజరైన రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించారు. వనపర్తి చిట్యాల మార్కెట్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు గుడికలు అల్లిపీటా సాహెబ్ స్వాముల వారి భజన మందిరము దగ్గర అశోక్ కుమార్ , మౌనిక వివాహానికి మాజీమంత్రి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణంలోని ఎం.బి గార్డెన్ లో జరిగిన ఎం.డి మైబు పాషా వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వధువు వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ ,వాకిటి శ్రీధర్, కురుమూర్తి యాదవ్ విజయ్ కుమార్, కాగితాల గిరి చిట్యాల రాము, కర్ణాకర్ , మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, నందిమల్ల. అశోక్,నాగన్న యాదవ్, సమధ్,కంచ.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్.రహీమ్,ఇమ్రాన్,మహేశ్వర్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్ ఆరీఫ్, పాషా, జోహేబ్ హుస్సేన్, సూర్యవంశం గిరి చిట్యాల రాము, క్రాంతి కుమార్ రామస్వామి ప్రేమ్ కుమార్, మునేశ్వర్,గ్రీన్ యార్డ్ యూసూఫ్, అలీమ్,శివ లక్ష్మణ్, వజ్రాల.రమేష్,తోట. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎం సహాయ నిధి

- బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, ఫిబ్రవరి 20,మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన జి. రామా రావు, చింతల్ ప్రాంతానికి చెందిన బి.శ్రీనాథ్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి జి. రామారావు తండ్రి జి. లక్ష్మయ్య (రూ.2,00,000/-), బి.శ్రీనాథ్ తండ్రి బి.యాదగిరి (రూ.2,00,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు.



## ఉదయాన్నే బడికి వెళ్లిన విద్యార్థులు..

- హెడ్మాస్టర్ రూమ్ ముందు కనిపించింది చూసి షాక్..

**టిమీడియా, ఫిబ్రవరి 20, కరీంనగర్ :**

మండలం దుర్శేడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఎప్పటిలాగే విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే యథావిధిగా వచ్చారు. ఒక్కసారి స్కూల్ ఆవరణలోకి అడుగుపెట్టేసరికి హెడ్ మాస్టర్ గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసి, ముగ్గు వేసిన దృశ్యం ఆ విద్యార్థుల్ని ఆందోళనకు గురిచేసింది. పక్కనే చెల్లాచెదురుగా పడి ఉన్న నిమ్మకాయలతో ఏం జరిగి ఉంటుందన్న విషయం ఆ పసి హృదయాలకు అర్థం కాలేదు. వెంటనే వారి గురువుల వద్దకు విషయాన్ని తీసుకెళ్లారు. అప్పుడప్పుడే బడికి చేరుకుంటున్న టీచర్లూ ఆ క్షుద్రపూజల ముగ్గులు చూసి అవాక్కయ్యారు. అసలు ఎవరు చేసుంటారు ఈ పని అన్నది ఇప్పుడు దుర్శేడ్ జెడ్పీ హైస్కూల్‌లో చర్చనీయాంశంగా మారింది. పిల్లలను ఎవరైనా టార్గెట్ చేసుకుని ఏవైనా క్షుద్ర ప్రయోగాలు చేసుంటారా%ఔ% లేక, బళ్లో గురువులంటే పడనివారి పనయ్యుంటుందా%ఔ% లేక, మధ్యాహ్నం మాత్రమే బిజీగా ఉంటూ రాత్రంతా కామ్‌గా ఉంటుందని ఈ బడిని తమ క్షుద్రపూజల కోసం ఎంచుకుని ఉంటారా.. ఇలా పలురకాల అనుమానాలకు ఆస్కారమిచ్చింది దుర్శేడ్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లోని నిమ్మకాయల దృశ్యం. స్కూల్ హెడ్మాస్టర్ స్థానిక కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ పని ఎవరు చేసి ఉంటారనే కోణంలో ఇప్పుడు విచారణ చేపట్టారు. కానీ, రేపట్నుంచీ పిల్లల్ని బడికి పంపాలంటే తల్లిదండ్రుల్లోనూ ఒకింత తెలియని ఆందోళనకు అవకాశం కల్పించింది తాజాగా కనిపించిన క్షుద్రపూజల దృశ్యం. దీంతో పేరెంట్స్ ఆందోళనకు గురవుతుండగా%ఔ% విద్యార్థినీ, విద్యార్థులు భయపడుతున్నారు. మరి రేపట్నుంచి ఎందరు విద్యార్థినీ, విద్యార్థులు స్కూల్ కు వస్తారోనన్న ఒకింత ఆందోళన ఇటు గురువుల్లోనూ నెలకొంది. శాస్త్రీయత నేర్పించే చోట ఇలాంటి మూఢాచారాలకు సంబంధించిన క్షుద్రపూజల కలకలంతో.. ఇప్పుడు దుర్శేడ్ జిల్లా పరిషత్ స్కూల్ ఒక్కసారిగా పెను చర్చకు తెరలేపింది.

## తిరుమల దర్శన టికెట్ల పేరుతో మోసం

- లి-మూడేళ్ల తర్వాత అరెస్ట్

**టిమీడియా, ఫిబ్రవరి 20, తిరుమల :**



తిరుమల అంటే అందరికీ ఎంతో ప్రత్యేకమైనది, పవిత్రమైనది. కలియుగ దైవం వేంకటేశ్వరుడిని దర్శించుకోవాలని ప్రతి ఒక్కరూ అనుకుంటుంటారు. అయితే ఇందుకోసం కొంత శ్రమ పడాల్సి వస్తుంది. మనం వెళ్లాలనుకునే సమయానికి టికెట్లు దొరకవు. దీంతో సిఫారసు లేఖలు పొందే ప్రయత్నం చేస్తుంటారు. దీన్ని ఆసరాగా చేసుకుని అనేకమంది భక్తులను మోసం చేస్తూ ఉంటారు. భక్తులకు నకిలీ టికెట్లు అంటగట్టడం, టికెట్? ధరలను అధిక మొత్తంలో వసూలు చేయడం లాంటి సంఘటనలు అనేకం జరుగుతూనే ఉంటాయి. టీటీడీ అధికారులు ఇలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉంటారు. ఈ మోసాలకు పాల్పడిన వారిపై పోలీసు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపిస్తూనే ఉంటారు. అయినా ఇవి కొనసాగుతూనే ఉంటాయి. అలాంటి ఘటనలో ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్? చేశారు. లక్షలు కాజేసి 2021లో తిరుమలలో బ్రేక్?, ప్రత్యేక దర్శనాలు ఇప్పిస్తానంటూ ప్రజల నుంచి లక్షల రూపాయలు కాజేసిన మోసగాడిని చిత్తూరు పోలీసులు విశాఖలోని మాధవధార ఈస్ట్? పార్క్? సమీపంలో అరెస్ట్? చేశారు. ఈ ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసులు వివరాలు వెల్లడించారు. మాధవధార ఈస్ట్? పార్క్? దగ్గర ఉంటున్న పంజా రమణ ప్రసాద్? (29) అనధికారికంగా ఆన్?లైన్?లో తిరుమల బ్రేక్?, ప్రత్యేక దర్శనాలు ఇప్పిస్తానంటూ పలువురి వద్ద నుంచి డబ్బులు దండుకున్నాడు. ఈ విషయమై బాధితులు ఫిర్యాదు చేయడంతో తిరుపతి విజిలెన్స్? అధికారులు 2021లో ఇతనిపై కేసు నమోదు చేశారు.

**మూడేళ్ల తర్వాత**

అయినప్పటికీ ప్రసాద్? మళ్లీ మోసాలకు పాల్పడటంతో 2022లో మరో కేసు నమోదు చేశారు. అప్పటినుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అతని స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అయినప్పటికీ అతను విశాఖలో ఉంటున్నట్లు తిరుపతి పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో కంచరపాలెం పోలీసుల సహకారంతో ప్రసాద్?ను అదుపులోకి తీసుకుని తిరుపతికి తరలించారు. ఇతని ఆచూకీ కనిపెట్టడంలో కీలకపాత్ర పోషించిన బ్లూకోట్? కానిస్టేబుల్? నారాయణ, కంచరపాలెం సీఐ రవికుమార్?ను ఉన్నతాధికారులు అభినందించారు.

## పనామా చేరుకున్న భారతీయుల బృందం

**టిమీడియా, ఫిబ్రవరి 20, పనామా సిటీ :**



అమెరికా వెనక్కి పంపిన భారతీయుల బృందం తమ దేశం చేరుకున్నట్లు పనామా భారత్‌కు తెలిపింది. అమెరికా నుండి భారతీయుల బృందం పనామా చేరుకున్నట్లు అక్కడి అధికారులు తమకు తెలియజేశారని పనామా, కోస్టారికా మరియు నికరాగ్వాలోని భారత రాయబార కార్యాలయం గురువారం సోషల్‌మీడియా ఎక్స్‌లో పేర్కొంది. వారు సురక్షితంగా ఉన్నారని, అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపింది. వారిని తిరిగి భారత్‌కు పంపేందుకు ఆతిథ్య దేశంతో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది. అయితే ఆ బృందంలో ఎంతమంది భారతీయులున్నారనే సమాచారాన్ని అందించలేదు. ఇటీవల అమెరికా పనామాకు పంపిన 299 మంది అతిపెద్ద వలసదారుల బృందంలో భారతీయులు కూడా ఉన్నట్లు సమాచారం. అమెరికాలో బహిష్కరణకు గురైన వారికి తమ దేశం వారధిగా మారుతుందని పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో ప్రకటించిన అనంతరం గతవారం అమెరికా వారిని మూడు విమానాలలో పనామాకు పంపిన సంగతి తెలిసిందే. 299 మంది వలసదారులలో కేవలం 171 మంది మాత్రమే తమ స్వదేశాలకు వెళ్లేందుకు అంగీకరించినట్లు పనామా అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరాకరించిన 98 మందిని పనామాలో డారియన్ ప్రావిన్స్‌లోని శిబిరానికి పంపినట్లు తెలిపారు. ట్రంప్ అమెరిక అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారుల పేరుతో ఇప్పటికే 332 మంది భారతీయులను మూడు బ్యాచ్‌లుగా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

## షమీకి ఐదు వికెట్లు.....బంగ్లా 228 అలౌట్

**టిమీడియా, ఫిబ్రవరి 20, ఢిల్లీ :**




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్-భారత్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ బ్యాటింగ్‌కు దిగి 240 పరుగులు చేసింది. బంగ్లా బ్యాటర్లను భారత బ్యాటర్లు బెంబేలు ఎత్తించారు. వరుసగా వికెట్లను తీస్తు బంగ్లాను కష్టాల్లోకి నెట్టారు. ఈ క్రమంలో తౌహిద్ హృదరు(100) పట్టుదలగా బ్యాటింగ్ చేయడంతో బంగ్లా 200 పరుగుల మార్క్‌ను అందుకుంది. షమి మొదటి ఓవర్‌లోనే షాక్ ఇచ్చాడు. స్టార్ బ్యాటర్ సౌమ్య సర్కార్‌ను పెవిలియన్‌కు పంపాడు. సౌమ్య సర్కార్ వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. రెండో ఓవర్ వేసిన హర్షిత్‌రాణా శాంటోను డకౌట్ చేశాడు. 6వ ఓవర్‌లో మహిది హసన్ మిరాజ్‌ను షమి పెవిలియన్‌కు పంపాడు. 8 ఓవర్లలో బంగ్లా 3 వికెట్ల నష్టానికి 35 పరుగులు చేసింది. తంజీద్ హసన్ 21 బంతుల్లో 25 పరుగుల మీద బ్యాటింగ్ చేస్తున్నాడు. 9వ ఓవర్ వేయడానికి వచ్చిన అక్షర్ పటేల్ వరుస బంతుల్లో తంజీద్ హసన్(25), ముష్ఫికర్ రహీమ్ (0) ఔట్ చేసి బంగ్లాను మరిత కష్టాల్లోకి నెట్టాడు. అయితే అదే ఓవర్లో జకేర్ ఇచ్చిన క్యాచ్ రోహిత్ మిస్ చేయడంతో అక్షర్ హ్యాట్రిక్ మిస్ అయ్యాడు. అదే విధంగా 19 ఓవర్ వద్ద తౌహీద్ క్యాచ్ ను హర్దీక్ మిస్ చేశాడు. ఈ అవకాశాలతో జకేర్, తౌహీద్ అద్భుతంగా బ్యాటింగ్ చేశారు ఈ ఇద్దరు ఆచితూచి ఆడుతూ.. స్కోర్ బోర్డును ముందుకు తీసుకువెళ్లి చెరో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నారు. 68 పరుగుల వద్ద జకేర్ షమీ బౌలింగ్‌లో కోహ్లికి క్యాచ్ ఇచ్చి ఔటవ్వడంతో 189 పరుగు వద్ద వీరి భాగ స్వామ్యానికి తెరపడింది. రిషద్ హొస్సేన్ (12)ను హర్షిత్ రాణా , తంజిమ్ హసన్ సాకిబ్ (0)ను షమీ పెవిలియన్‌కు పంపారు.

